మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 29 ఆగస్టు 2024 పేజీలు 8

# జూరాలకు భారీగా వరద నీరు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు మళ్లీ భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు ఎగువన నిన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 30 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువకు నీటిని వదిలారు అలాగే ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీటి శాతం మరింత పెరిగి జూరాలకు 2,44,000 క్యూసెక్కుల నీరు వస్తుందని బుధవారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 45 గేట్లు తెరిచి 2,86,740 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల మిగతా 2లో

## ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను

# సక్రమంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా ,భూత్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ నిర్వహించేం దుకు ఏర్పాటుచేసిన రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ బృందంతో ఆమె కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ వెనుక వైపు ఉన్న స్థలంలో నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ బృందంతో ఆమె మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ ఎలా చేస్తున్నారని? వారు చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. అంతేకాక ఎల్ ఆర్ ఎస్ కై వచ్చిన దరఖాస్తులపై మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్లతో ఆరా తీశారు. రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ లో భాగంగా సర్వే నంబర్ , భూమి విస్తీర్ణం,ఇప్పటివరకు ఎంత చేశారు? చేసిన వివరాలు కరెక్టా కాదా అన్న వివరాలను తనిఖీ చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులతో ఆమె మాట్లాడుతూ మొత్తం ప్రక్రియ ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలు ప్రకారమే జరగాలని చెప్పారు. బూర్పూర్ మున్సిపాలిటీలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ సవ్యంగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయను సందర్శించారు. పాఠశాలలోని కిచెన్, స్టోర్ రూమ్ ను, అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత ,హాస్టల్ ,టాయిలెట్స్, ఆట స్థలాన్ని అన్నిటిని తనిఖీ చేశారు. అంతేకాక విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి భోజనం ఎలా ఉందని? కేజీబీవీ లో సౌకర్యాలు ఎలా ఉన్నాయి ? అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఆవరణలో రీసైకిలింగ్ ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ తనిఖీ చేసి లీకేజీ అవుతుండగా దాన్ని మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ,అంతేకాక విద్యార్థుల ఆరోగ్యం పట్ల, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు,ఉపాధ్యాయులకు సూచించారు. భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ సురేందర్ రెడ్డి, బూత్పూర్ తాసిల్దార్ యూపీ రాజు, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, ఇరిగేషన్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## మహిళా శక్తి పథకం అవకాశాలు

# మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- అధికారులు మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించాలి
- జిల్లా కలెక్టరు బాదవత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** మహిళలు పారిశ్రామికంగా, ఆర్థికంగా రాణించే దిశగా మహిళ శక్తి ద్వారా కృషి మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా మహిళ శక్తి ద్వారా కృషి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి ద్వారా కృషి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవ సహాయం,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి మిగతా 2లో

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి అయినవాటికి

# బిల్లు పేమెంట్ కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలి

### - కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి అయిన వాటికి బిల్లు పేమెంట్ కొరకు ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 333 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు ప్రారంభించి దాదాపు అన్ని పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లు చెల్లించేందుకు యం.బిలు ఇవ్వాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను మిగతా 2లో



## జూరాలకు భారీగా వరద నీరు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. బీమా లిఫ్టు 2కు 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 14,892 క్యూసెక్కుల నీటిని ,కోయిల్ సాగర్ కి 630 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 92 కుడి కాలువ ద్వారా 650 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 , ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,512 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 3,03,824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## బిల్లు పేమెంట్ కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)



ఆదేశించారు. అదేవిధంగా చిన్న చిన్న పనులు ఎక్కడైనా పెండింగ్ ఉంటే వారం లో పూర్తి చేయాలని సూచించారు. బిల్లులు ఇచ్చేటప్పుడు ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ కమిటీ సంతకంతో పాటు నాడు నేడు ఫోటోలు జతపర్చాలని సూచించారు.సెప్టెంబర్ 5 లోపల బిల్లులు పేమెంట్ ప్రక్రియ పూర్తి అయ్యేవిధంగ చూడాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీరాజ్ ఈ.ఈ మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, టీఎస్ ఈడబ్ల్యూఐ డిసి కార్యనిర్వా హక ఇంజనీరు శ్రీనివాస్, డి.ఈలు, ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా జాబ్ మేళా

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** హెచ్ సీ ఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో నిర్వహిస్తున్న టెక్ బీ కార్యక్రమం కోసం 2022-2023 , 2024 విద్యా సంవత్సరంలో బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ పూర్తి చేసి 75 శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు ఈ నెల 29వ తేదీన ప్రభుత్వం ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా అధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్ మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్ తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 8317638406 లో సంప్రదించాలని సూచించారు.

## భగవద్గీత మతం కాదు.. జ్ఞానం

**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో కొన్నూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం లో సోమవారం నుండి బుధవారం వరకు భగవద్గీత ప్రవచనం నిర్వహించారు. భగవద్గీత ఒక మతం కాదు - జ్ఞానం. మానవులకు ఆశాదీపం సాధకులకు కల్ప వృక్షము, భగవద్గీత ఒక దిక్సూచి అని గీతా ప్రవచనం, గానం, నిర్వాహకులు నెల్లూరు వాసి వై. బాలచంద్ర భాగవతార్ భోదించారు. మూడు రోజులపాటు భగవద్గీత ప్రవచనాన్ని బోధించిన వై. బాలచంద్ర భాగవతార్ కి కొన్నూర్ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఈనెల 30న రింగ్ బాల్ ఎంపికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యంపీ ఈటెల రాజేందర్ కె ఆర్ వి. శ్యాంసుందర్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్నికైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 న శుక్రవారం 10 గంటలకు మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ రింగ్ బాల్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కావలి శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి .దీప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు .జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు పాఠశాల, బోనఫైడ్ తో, క్రీడా దుస్తులు ధరించి హాజరు కావాలని బి .దీప తెలిపారు. క్రీడల్లో పాల్గొను బాలబాలికలు 1-4-2010 తర్వాత జన్మించినవారు అర్హులని బి.దీప తెలిపారు. జిల్లా స్థాయిలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన నలుగురు బాలికలను, నలుగురు బాలురను ఎంపిక చేసి, వచ్చే నెల 1 నుండి 3 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరుగు రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు పంపుతామని బి. దీప తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలబాలికలకు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు.

# పామిరెడ్డిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి పండగ వేళ విషాదఛాయలు
### - న్యాయం చేయాలంటూ మూడు గంటల పాటు గ్రామస్థుల రాస్తారోకో



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది .రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో పండగపూట మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తుల అరణ్య రోదనలు మిన్నంటాయి .మృత్యువు రూపంలో దూసుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొని గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రోడ్డుపై గ్రామ ప్రజలు యువకులు ధర్నా నిర్వహించారు. దాదాపు నాలుగు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం వనపర్తి డిపోకి చెందిన టీఎస్ 32 టి 5577 ఆర్టిసి బస్సు వనపర్తి నుండి గణపురం మీదుగా మహబూబ్ నగర్ వెళ్తుండగా ఈ క్రమంలో పామిరెడ్డిపల్లి పల్లి గ్రామానికి చెందిన బోయ అశోక్, బోయ చందు టీఎస్ 07 ఈఎఫ్ 4528 ద్విచక్ర వాహనంపై వనపర్తికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వెళుతున్న ఆర్టిసి బస్సు ద్విచక్ర వాహనం ఢీ ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు . దీనితో గ్రామ ప్రజలు యువకులు కుటుంబ సభ్యులు రోడ్డుపై ధర్నా రాస్తారోక నిర్వహించారు .వెంటనే వనపర్తి డిఎస్పి కొత్తకోట సిఐ పెద్దమందడి ఎస్ఐ పోలీస్ బృందం హుటా హుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు . దాదాపు నాలుగు గంటల పైన రాస్తారోకో నిర్వహించారు. మృతుని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అన్ని విషయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి మృతుని కుటుంబాలకు ఆదుకుంటామని వారన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్పొరేషన్ నుండి ప్రైవేటు బస్సు ఓనర్ ఆదుకుంటామన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి ఆదుకుంటామన్నారు. గ్రామ నాయకులు మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి .మాజీ సర్పంచ్ సిద్దయ్య , శ్రీశైలం లు ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇప్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యుత్ పోరాట అమరుల త్యాగం చిరస్మరణీయం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సిపిఐ నేతలు అన్నారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఆగస్టు 28, 2000 సంవత్సరం హైదరాబాద్ బషీరాబాద్ లో విద్యుత్ పోరాటం సందర్భంగా పోలీస్ కాల్పుల్లో మరణించిన అమరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ల చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ బ్యాంక్ షరతుల్లో భాగంగా విద్యుత్ ఛార్జీల పెంపుకు ఆనాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం పూనుకొందన్నారు. దానికి వ్యతిరేకంగా వామపక్షాలు చలో అసెంబ్లీ నిర్వహించాయన్నారు. అసెంబ్లీ వైపు దూసుకుపోతున్న ఆందోళనకారులపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారన్నారు. ముగ్గురు అమరులు పోరాటంలో అమరులయ్యారన్నారు. ఆ పోరాటం ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపిందన్నారు. ఫలితంగా తర్వాత వచ్చిన ఏ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుకు సాహసం చేయలేదన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం, పేదరికం, రైతులు కూలీలు శ్రామికుల సమస్యలు పెరిగాయన్నారు. విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి కళావతమ్మ, పృథ్వీనాదం, రమణ, కాకం కాశన్న, కాశి, జయమ్మ, శిరీష, బిఆర్ఎస్ నాయకులు రాగి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



చిన్న ఓబులేసు తో కలిసి జిల్లా అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సిడిపిఓలు,ఎంపీఎం.లతో మహిళ శక్తి పథకం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు. మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. మహిళా శక్తి పథకంలో మైక్రో ఎంటర్ ప్రైజెస్ విభాగంలోని విభాగంలో అనుభవం ఉన్న మహిళలను పారిశ్రామిక రంగంలో రాణించేలా శిక్షణ అందించడంతోపాటు, వారికి అవసరమైన జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సహాయక మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేస్తూ జిల్లాలో ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందిస్తూ, క్యాంటీన్ రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు 14 రకాల రంగాల వ్యాపారాల్లో అభివృద్ధి సాధించే దిశగా అధికార యంత్రాంగం మహిళల ఎంపికతో పాటు వారికి తోడ్పాటు అందించే దిశగా అధికారుల కు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు వారు ఎంచుకున్న రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు ఈ పథకం ద్వారా అవకాశం ఉందని తెలిపారు అందుకు వారికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా అభ్యున్నతికి కృషి చేసేందుకే ఈ పథకం ద్వారా బ్యాంకు రుణాలను అందించేందుకు చర్యలు తీసుకున్నదని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సైతం మహిళా శక్తి కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తమ అభిరుచికి తగిన యూనిట్లను ఎంచుకుని వ్యాపార దక్షత, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మొదటి విడత లబ్ధిదారులు విజయవంతంగా యూనిట్లను నడపగలిగితే, వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా మహిళా సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారని అన్నారు. ఒకే రకమైన యూనిట్లను కాకుండా, మార్కెట్ డిమాండ్, తమతమ నైపుణ్య అభిరుచికి అనుగుణంగా యూనిట్లను ఎంచుకుని పూర్తి శక్తిసామర్థ్యాలతో నిర్వహించి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందేందుకు జిల్లా యంత్రాంగం అందుకు పూర్తిగా సంసిద్ధంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం శ్రీనివాసరావు డిఆర్డిఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ స్వయం సహాయక మహిళా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఈవోకు బంగారు సరస్వతి పథకం అందించిన భక్తులు





**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** కడప జిల్లాకు చెందిన చంద్రమౌళీశ్వర రెడ్డి అనే భక్తుడు బుధవారం రోజు అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లకు 10 లక్షల విలువచేసే బంగారు (సరస్వతి) పథకమును ఆలయ ఈవో పురేందర్ కుమార్కు అందజేశారు. గతంలో కూడా మీరు మహాకాళి, మహాలక్ష్మి బంగారు పతకాని ఇచ్చారని ఆలయ ఈవో గుర్తు చేశారు. అనంతరం భక్తులకు ఈ ఓ ఘనంగా శాలువతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ ఆలయ జూనియర్ అసిస్టెంట్ చంద్రయాచారి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే విజయుడుకు వినతి పత్రం అందజేసిన రిటైర్మెంట్ వీఆర్ఏలు



**ఐజ మేజర్ న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జీవో 81,85 ఒక్క నెల జీతం కూడా తీసుకోకుండా రిటైర్మెంట్ అయ్యామని వారు ఎమ్మెల్యే ముందు తమ బాధను విన్నవించుకున్నారు.2500 వీఆర్ఏల సమస్యను ప్రభుత్వానికి తెలియజేసి న్యాయం చేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా ప్రభుత్వానికి తెలియజేసి మీ సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## వైభవంగా ముస్లింల వన మహోత్సవం



**లింగాల, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అంబట్‌పల్లి గ్రామం బుధవారం(అఖర్ షర్మాంభా) వన మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రజలందరు ఆయు రారోగ్యాలతో ఉండాలని, పశు పక్ష్యాదులు ఆరోగ్యంగా ఉంటూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తమకు జీవనాధారంగా నిలుస్తున్న పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ముస్లిం మైనారిటీ సోదరులు గ్రామ శివారులోని సయ్యద్ పీర్ల దర్గా దగ్గరికి వెళ్లి ప్రార్ధనలు చేశారు. అనంతరం సామూహికంగా చెట్ల కిందకు వెళ్లి అక్కడ వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు షేక్ మానాన్, చంద్ పాషా, ఖాజా, అజమ్ హుస్సేన్, సుల్తాన్,మన్సూర్ మసుమ్, సమీద్, మహిమూద్ మజీద్, జమిల్ తదితరులున్నారు.

## నరసింహా గౌడ్ కుటుంబాలకు ఓదార్పు



**ఆత్మకూర్, మేజర్ న్యూస్ :** మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు గౌడ్ పెద్ద కుమారుడు అమృత్ గౌడ్ 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందగా, బుధవారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వై విజయ భాస్కర్ రెడ్డి, ఎం.వి.రామన్ స్కూల్ అధినేత ఎం.శ్రీధర్ గౌడ్, మాజీ సర్పంచులు ఆంజనేయులు, పామ్ రెడ్డి పల్లి రాములు, జర్నలిస్టులు విజయ్ కుమార్ రఫీ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నరసింహులు గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# బిజెపి ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా బ్యాంకు ముందు ధర్నా





**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా చేసి మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కొంతమంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది కానీ బ్యాంకులో మాత్రం రుణమాఫీ అయిన రైతులు బ్యాంకు వద్ద కు వచ్చి ఎన్నో రోజులుగా పడి కాపులు కాస్తున్న బ్యాంకు ఆడిట్ జరుగుతుందని బ్యాంకు ఉద్యోగస్తులు మాత్రం రైతులను ఇబ్బంది పెడుతున్నారు ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో వారి లిస్టును బ్యాంకు ముందు ఏర్పాటు చేయాలని ప్రతిరోజు ఎంతమందికి రెనువలు చేస్తారో వారి లిస్ట్ కూడా ఏర్పాటు చేయడం వలన మండలంలో ఉన్నటువంటి రైతులందరూ బ్యాంకు వద్దకు రాకుండా ఎవరిది రినువల్ అయితాదో ఆ రైతులు మాత్రమే బ్యాంకు వద్దకు వస్తారు కావున బహిరంగ ప్రకటన చేయాలి కానీ ప్రభుత్వాలు చెప్తున్నట్టే విధంగా బ్యాంక్ అధికారులు చెప్పకపోవడం రైతులను అయోమయానికి గురి చేసే విధంగా మాట్లాడడం తప్ప నిజాలు మాట్లాడకపోవడం చాలా బాధాకరం కాబట్టి ప్రభుత్వము బ్యాంకు అధికారుల మధ్యన రైతులను బలి చేయకూడదని సత్వరమే రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్ర గౌడ్ అమ్రాబాద్ గ్రామ రైతులు నోముల వెంకటయ్య గౌడ్ కంచర్ల అజయ్ గోలి శివ మాధగోని

# అయిజ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య లోపం

### - మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**ఐజ మేజర్‌న్యూస్:** ఐజమున్సిపాలిటీలో పారిశుధ్య లోపం ఉన్నదని బుధవారం రోజు పట్టణానికి చెందిన బిజెపి కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కమిషనర్ కు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భగత్ రెడ్డి మాట్లాడుతూ, అయిజ మున్సిపాలిటీలో భరత్ నగర్, టీచర్స్ కాలనీ నరసింహ కాలనీ వివిధ కాలనీలో సమస్యలను గుర్తించి, వాటి నివారణ కోసం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ మున్సిపాలిటీలో అత్యధిక పనులు చెల్లించే భరత్ నగర్ లో, సమస్యలు కూడా అధికంగానే ఉన్నాయి.గత వారంలో కురిసిన వర్షాల వల్ల కాలనీ మొత్తం మురుగు మయమై, దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు రోడ్లపైకి రావాలన్న ఇబ్బంది పడుతున్నారని, మురుగునీరు ఆగడం వల్ల కాలనీ పరిసర ప్రాంతాల్లో విష సర్పాల సంచారం ఎక్కువైనదని, అంతేకాక దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ మరియు వర్షాకాల సీజన్ వ్యాధులతో ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని, ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం, ఉన్న డ్రైనేజీలను శుభ్రపరచకపోవడం వల్ల, కాలనీలోని కొంతమంది నివాసాలు అయితే ఇళ్ల చుట్టుముట్టు నీరు ఆగి వారు బయటికి రాని పరిస్థితి ఏర్పడిందని, ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ చర్య గైకొని సమస్యలపై దృష్టి సారించి, మున్సిపాలిటీలోని ప్రతి కాలనీ వాసులకు సహకరించాలని వినతి పత్రం సమర్పించడం అయినది. అలాగే అయిజ మున్సిపాలిటీ పరిధిలోని, డ్రైనేజీలు, ప్రధాన రహదారి పైన వీధిలైట్లు, ప్రతి కాలనీలోని వీధి దీపాలు, ప్రధాన రహదారిలో ఉన్న దుమ్మును ప్రతిరోజు శుభ్రం చేసే విధంగా, ముళ్ళ కంపలను, వివిధ సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించగలరని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, రఘు, భీమేష్ ఇబ్రహీం మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 నుంచి జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### - టిపిసిసి గద్వాల అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు జారీ చేసేందుకు సెప్టెంబరు 17 నుంచి ప్రజాపాలన కార్యక్రమాని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్నట్టు ధరూర్ రవి తెలిపారు.ఇకపై రేషన్ కార్డులు,హెల్త్ కార్డులకు లింకు ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తూ,ఈ కార్డుల జారీకి ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరించి,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని.సెప్టెంబరు 17 నుంచి 10 రోజుల పాటు జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి తెలిపారు...సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో పాటు సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారని,హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి అనుసరించాల్సిన పద్ధతి, హెల్త్ ప్రొఫైల్స్ నమోదుకు చేయాల్సిన వైద్య పరీక్షలు, అందుకోసం వైద్య శిబిరాల నిర్వహణ, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న లాబోరేటరీల వివరాల వంటి అంశాలన్నింటినీ పరిశీలించి కార్యాచరణ సంసిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారని,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందించే వైద్య సేవలతో పాటు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందన్నారు.

## అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి : బి.ఎస్.ఎఫ్ .రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న అతిథి ఆధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డికిగారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న1654 మంది అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. చాలామంది పేద విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేటు కళాశాలలకు ఫీజులు చెల్లించలేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, నిత్యవసర సరుకుల ధరలు పెరగడం వల్ల సామాన్యుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉందని,మరోవైపు రవాణా చార్జీలు పెరగడం వలన కొంతమంది విద్యార్థులు బస్సు ఫీజు కట్టుకోలేక ఒకరోజు కళాశాల మానివేసి కూలి, నాలి చేసుకొని బస్సు పాస్ ఫీజు కట్టుకుంటున్నారని అన్నారు. కానీ విద్యార్థులకు బోధించే అధ్యాపకులు లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కేవలం ప్రైవేటు కార్పొరేట్ కళాశాల విద్యార్థులకే న్యాయం జరుగుతుందని తరగతులు జరగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఒకేషనల్ సెకండ్ పోస్టును మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ప్రసూతి సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి మాట్లాడుతు ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ నాయకులు అభిషేక్, అరుణ్, సాయిరాం, ఎండి ఫర్వీజ్, రఘు, భాను ప్రసాద్, బన్ని రెడ్డి, నవీన్ రెడ్డి, సురేందర్, విజయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలు విజయవంతం చేయండి

### - సీపీఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ పిలుపు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో అచ్చంపేట మండలంలోని హాజీపూర్ గ్రామములో బుధవారం రైతు రుణమాఫీ కానీ రైతులతో కలసి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ 22 లక్షల మందికి 18 వేల కోట్లు రుణమాఫీ జరిగిందని, ఇంకా 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, వెంటనే ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రేపు గురువారం అచ్చంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగే రైతు రుణమాఫీ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కే. బాలనారాయణ, శివ శంకర్, ఇద్దయ్య, రమేష్ ,రైతులు పాల్గొన్నారు.

## బహార్ పేట్‌లో ఘనంగా బొడ్రాయి కార్యక్రమం



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని బహార్ పేట్ 13వ వార్డులో శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుదవారం ఉదయం బొడ్రాయి కార్యక్రమంతో పాటు వినాయక విగ్రహం. నవగ్రహాలు. వెంకటేశ్వర స్వామికి పాదుకలు. గుడికి ఇరువైపులా ద్వారపాలకులను వేద బ్రహ్మణుల చేత దే దివ్యమానంగా ప్రతిష్టాపన చేశారు. 13వ వార్డు కౌన్సిలర్ నారాయణమ్మ వెంకట్ మేస్త్రి తోపాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు చిట్టెం అభినవ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ అనుగ్రహం ప్రతి ఒక్కరికి కావాలని నిత్యము దైవ కార్యక్రమాలు చేస్తూ ఉంటేనే ప్రతి మానవునికి ముక్తి దొరుకుతుందని అన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెట్టుకింది సాయిలు బోగుల రాజు ఆకుల వెంకటప్ప పోలమేని అంజప్ప బాపన్ పల్లి రాములు వడ్డే దత్తు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీలో అపోహలు వద్దు : మండల వ్యవసాయ అధికారి అరవింద్



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రభుత్వం రైతులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫీలో రైతులు ఏ అపోహలకు గురికా వద్దని రైతులకు మండల వ్యవసాయ అధికారి అరవిందు సూచించారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో విలేకరులతో అరవింద్ మాట్లాడుతూ రైతుల బ్యాంకు ఖాతాలలో తప్పొప్పులను సరి చేసుకోవాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ పథకంలో రైతుల యొక్క పూర్తి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని రైతులకు వ్యవసాయ అధికారి అరవింద్ కోరారు. రైతుల యొక్క కుటుంబ సభ్యుల వివరాలను రేషన్ కార్డు లో ఉన్న కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తెలుసుకొని రైతులకు సక్రమంగా రుణమాఫీ జరిగేటట్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు, రుణ ఖాతాలో రైతుల యొక్క పేర్లు తప్పుగా ఉన్నట్లయితే తక్షణమే బ్యాంకు అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని రైతులకు అరవింద్ సూచించారు. అలాగే రైతులకు రెండు లక్షల పైగా రుణాలను బ్యాంకులో పొందినట్లయితే ఆ రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా ఉండాలని రైతులకు ఆయన కోరారు. బ్యాంకుల్లో ఎక్కువ రుణాన్ని పొందిన రైతులందరూ బ్యాంక్ లో డబ్బులను జమ చేయకుండా ఉండాలని కోరారు. బ్యాంకు అధికారులకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సర్క్యులర్ రాలేదని, సర్క్యులర్ వచ్చిన తక్షణమే రైతులకు బ్యాంక్ అధికారులు తెలియజేస్తారని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అమరచింత మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం అద్దె భవనంలో నడుస్తుందని తెలిపారు. రైతులకు అనుకూలంగా ఉండేటట్లు పామిరెడ్డి పల్లె దగ్గర ఉన్న రైతు వేదికలో వ్యవసాయ శాఖ కార్యాలయం త్వరలోనే పెట్టుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి అరవింద్ తెలిపారు. రైతులందరూ వ్యవసాయ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### - ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగోదు - రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు - ఏఐపికెఎస్ రైతు సంఘం



**నారాయణపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆంక్షలు లేకుండా రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రాము అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో " ధర్నా "నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐపికెఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షత వాయించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాము ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులకు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర రైతాంగాన్ని రుణ విముక్తుల్ని చేయుటకు రైతాంగానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతు రుణమాఫీలో అనేక ఆంక్షలు పెట్టి దాదాపు 4168892 రైతులు దాదాపు 31 వేల కోట్ల రుణాన్ని పొంది ఉన్నారని ఆగస్టు 15 నాటికి రాష్ట్ర రైతాంగ రుణాన్ని మొత్తం మాఫీ చేస్తామని చెప్పి అనేక ఆంక్షలు విధిస్తూ ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ,ఇతర మంత్రులు ప్రకటనలు చూస్తుంటే అంతు పొంతు లేకుండా వివిధ వ్యత్యాసాల తోటి ప్రకటనలు ఇస్తూ రాష్ట్ర రైతాంగాన్ని గందరగోళపరుస్తు నరన్నారు. ప్రస్తుతం 22 లక్షల రైతులకు 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే మాఫీ చేయడం జరిగిందన్నారు. సగం మంది రైతులకు మాఫీ చేసి మొత్తం మాఫీ చేసినట్టుగా ప్రచారం కొనసాగిస్తూ రుణమాఫీ కానీ రైతులు అయోమయానికి గురై ప్రభుత్వం లోపాన్ని గుర్తిస్తూ ఆందోళనలు చేస్తూ ప్రశ్నించే రైతులపై ఖమ్మంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క కోపోద్రిక్తులవుతున్నారన్నారు ఇది తగిన విధానం కాదన్నారు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగోదు- రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు కాబట్టి రాష్ట్ర రైతాంగాన్ని కి ఇచ్చిన మాట ప్రకారం 4168892 మంది రైతులకు మొత్తం రుణమాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు అదే రకంగా రైతాంగానికి రైతు భరోసా అందించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు ఖరీఫ్ సీజన్లో పండించే రైతాంగ పంటలన్నిటికీ బోనస్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతు సమస్యలను పరిష్కరించాలి రైతు లేనిదే రాజ్యం లేదు, బొజ్జం లేదు అందరికీ ఆహారం పండించాలంటే రైతు నిలబెట్టాలి అందుకు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటితో పాటు అన్ని విధాలా తోడ్పాటు అందించాలి లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి ,కృష్ణ , సహాయ కార్యదర్శి కొండ. నర్సింలు, బి నారాయణ ,బాలకృష్ణ చంద్రాములు, వై రాజు, తాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకట్ రాములు ,చెన్నప్ప ,హాజిమలాంగ్ ఐ ఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు ,అరుణోదయ జిల్లా అధ్యక్షులు రాములు ,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్ ,పివైఎల్ నాయకులు బాలు తోపాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

### - జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది సూచించారు. బుధవారం కమిషన్ సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తో కలిసి 15 పాయింట్ ప్రోగ్రాం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 15 పాయింట్ ప్రోగ్రాం కింద వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై ఆరా తీశారు. మైనారిటీలకు సంబంధించిన ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, అందులో ప్రభుత్వ స్థలంలో ఉన్నవి ఎన్ని, ఎంతమంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు అనే వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారిని ప్రశ్నించారు. ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు 15, ఉన్నత పాఠశాలలు 3 ఉన్నాయని వాటిలో 652 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నట్లు డి.ఈ.ఓ సమాధానం ఇచ్చారు. మిగిలిన ప్రభుత్వ పాఠశాలల్లోను మైనార్టీ విద్యార్థులు గణనీయంగా విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా మరుగుదొడ్లు శుభ్రంగా ఉండవు కాబట్టి ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. తరచుగా పాఠశాలలు సందర్శించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. షాదిముబారక్, నైపుణ్య శిక్షణ, షాదిఖానాల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ ఆవాస్ యోజన, వక్ఫ్ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో షాదిఖానాలు మంజూరు అయ్యాయని వాటిలో కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు ఆర్డీఓ పద్మావతి వివరించారు. లక్ష రూపాయల సబ్సిడీ రుణాలు వంద మందికి ఇవ్వడం జరిగిందని, 280 కుట్టు మిషన్లు, 9809 మంది. మైనార్టీ విద్యార్థులకు రూ. 652 లక్షల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ఇచ్చినట్లు గణాంకాలు తెలిపారు. మసీదుల వద్ద కామన్ హాల్స్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆర్డీఓ వివరించారు. ఘనపూర్ మండలంలో 21 ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణకు గురి అయినట్లు అదేవిధంగా ఆత్మకూరులో వక్ఫ్ భూముల ఆక్రమణల పై మైనారిటీ పెద్దలు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిటీ సభ్యులు వెంటనే చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.... వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ... జిల్లాలో త్రిబుల్ తలాక్ వంటి కేసులు నమోదు కాలేదని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు.అంతకు ముందు కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాదిని జిల్లా కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకులకు తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యూనివర్సిటీలల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని గద్వాల పీజీ సెంటర్ కాంట్రాక్ట్ అధ్యాపకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం డా.బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా యూని వర్సిటీలో పనిచేస్తున్నప్పటికీ కాంట్రాక్ట్ అధ్యాపకులు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించారని వాపోయారు. ఇప్పుడున్న ప్రభుత్వం మా సమస్యను గుర్తించి వెంటనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పెస్కేల్తో కూడిన ఉద్యోగ భద్రతను కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి విద్యార్థులు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ అన్ని అర్హతలు ఉండి చక్కగా బోధిస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడం అనేది న్యాయమైన డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ, పీజీ సెంటర్ గద్వాల కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డా కొప్పుల మహేందర్, డా. గోపీనాథ్ రాథోడ్, వంగూరి గణేష్, మహమ్మద్ రఫీ, రంగారెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## - డాక్టర్లు సమన్వయంతో పని చేయాలి - జిల్లా కలెక్టరు బాదవత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సీజనల్ వ్యాధుల నియంత్రణ కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. రోగులకు టెస్టులు త్వరగా చేసి, టెస్టుల ఫలితాన్ని త్వరగా అందించాలి, రోగులకు సీజనల్ వ్యాధుల టెస్టులు త్వరగా చేయడం ద్వారా వ్యాధులను ముందే గుర్తించవచ్చు , సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి, రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లాలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ, ప్రబలకుండా వ్యాధుల పటిష్ట నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులు అప్రమత్తం గా ఉండాలి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ వహించాలని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియాతో ఎవరూ చనిపోకూడదని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డ్రై-డే యొక్క లక్ష్యం గురించి వివరిస్తూ, ప్రతి శుక్రవారం ఇంటి స్థాయిలో మూడు గంటల పాటు పాత్రలు, పాత్రలు, నీటి ట్యాంకులు ఖాళీ మరియు డ్రైనేజీ, కాలువలలో చమురు బాల్స్ వదలడం మరియు నీటి వనరులను శుభ్రపరచడం ద్వారా ప్రజలను ప్రేరేపించడం ద్వారా దోమల పెంపకం మరియు డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించడం. జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వాన కాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే మెరుగైన వైద్య సేవలు అందించి, విష జ్వరాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత వైద్యులపై ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో బాలబాలికల ఆరోగ్యలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆసుపత్రుల వారీగా సమీక్షించిన కలెక్టర్ ఏ ఆసుపత్రిలో ఏమైనా డెంగ్యూ కేసులు నమోదయ్యాయ అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి మెడికల్ అధికారి తమ పరిధిలో పూర్తిస్థాయి సమగ్ర సమాచారాలతో ఉండాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులను తప్పనిసరిగా డిఎంహెచ్ఓ తనిఖీ చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రుల్లో నిర్వహించే వైద్య విషయాలను తనిఖీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, వైద్యులు ఉండడం లేదనే సమాచారం తనకు వస్తుందని, ప్రజలకు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అత్యవసర సేవలకు వినియోగించే 102, 108 సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అత్యవసర పరిస్థితుల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ కాన్పులు జరిగేలా వైద్యులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పుల విషయంలో జాగ్రత్తలు వహిస్తూ బాలింతలు శిశుల పట్ల మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్పులు జరిగేలా వైద్యులు ఆ విధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి, వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీర్ బాగ్ అమరవీరులకు నివాళులు



**అమరచింత, మేజర్‌న్యూస్:** విద్యుత్ పోరాటంలో పోలీస్ కాల్పులలో మృతి చెందిన బషీర్ బాగ్ అమరవీరులకు బుధవారం అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2000 డిసెంబర్ 28న విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని బషీర్బాగ్ పైశాంతియుతంగా ఉద్యమం చేస్తున్న నాయకులపై పోలీసులు అకారణంగా కాల్పులు జరిపిన సంఘటనలో విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ లు పోలీస్ కాల్పులో మృతి చెందారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి తెలిపారు. బషీర్ బాగ్‌లో ప్రజలపై కాల్పులు జరిపి 24 సంవత్సరాలు అవుతున్నదని ఆయన తెలిపారు. ఆ కాల్పుల్లో మృతి చెందిన అమరవీరులకు నివాళులర్పిస్తూ మాట్లాడారు. పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన అమరుల ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేష్, ఆర్ ఎన్. రమేష్, అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్, రాఘవేందర్, తిరుమల శ్రీను, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**అమరచింత, మేజర్‌న్యూస్:** సమాజం లో జరుగుతున్న సైబర్ నేరాలపై బుధవారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్సై సురేష్ అవగాహన కల్పించారు. గ్రామాలలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు మొబైల్ గేమ్‌లో మోసపోకుండా ఉండాలని సురేష్ విద్యార్థులకు సూచించారు. సమాజంలో యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాల్రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటన్న, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రామన్ గౌడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పీయూ విద్యార్థిని స్వాతికి డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పియు రసాయన శాస్త్ర శాఖ సిబ్బంది డాక్టరేట్ పొందిన స్వాతిని బుధవారం కళాశాలలో అభినందించారు. పాలమూరు యూనివర్సిటీలో రసాయన శాస్త్రం విభాగం యందు అసోసియేట్ ప్రొఫెసర్ డా చంద్రకిరణ్ పర్యవేక్షణ లో ప్రిపరేషన్, స్ట్రక్చరల్ క్యారెక్టైజషన్ మరియు అప్లికేషన్స్ అఫ్ ట్రాన్సెంట్ స్పెషస్ అఫ్ డిఎం ఎ పి అండ్ సింతసిస్ అఫ్ సమ్ ఇంపార్టెంట్ స్కాఫల్డ్స్ బై ఎంప్లాయింగ్ ఆక్వాయస్ ఫేస్ నోవెనగేల్ కాండెన్సేషన్ అండ్ మల్టీకంపోనెంట్ రియాక్షన్స్ (4-డైమెథైలమినోపైరిడీన్) యొక్క తాత్కాలిక జాతులు వివిధ కార్బనిక చర్యలలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటి తయారీ మరియు నిర్మాణ దృగ్విషయం వాటి రసాయన చర్యాశీలతను అర్థం చేసుకోవడానికి అవసరం) అనే అంశం పై తంగాలిపల్లి స్వాతి పీహెచ్డీ పూర్తి చేశారు. సీనియర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా శ్రీధర్ రెడ్డి ఐఐ సిటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఫైనల్ వైవా-వోస్ నిర్వహించారు. స్వాతి ఇంటర్, డిగ్రీ కామారెడ్డి లో, పీజీ తెలంగాణ యూనివర్సిటీ లో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించి 2018 లో ఇన్స్పైర్ ఫెలోషిప్ ద్వారా పీ యూ లో పీహెచ్డీ అడ్మిషన్ పొందింది.ఆమె తల్లిదండ్రులు రాధ-కాశీరామ గౌడ్. వ్యవసాయ కుటుంబం. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం యందు వెంకటేశ్వర కాలనీ లోనివాసం ఉంటున్నారు.ఆమె చేసిన పరిశోదన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం అయ్యాయి. రెండు రీజెంట్స్ పై పేటెంట్ హక్కు సాధించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధన రంగం లో నూతన ఆవిష్కరణ ల ద్వారా, పేటెంట్స్ ద్వారా నాక్ లో యూనివర్సిటీ కి మంచి గ్రేడ్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్పర్సన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా నూర్జహాన్, ప్రొఫెసర్ గిరిజ మంగతాయారు,అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, విభాగ అధ్యాపకులు డా విజయలక్ష్మి, సుదర్శన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, డా శ్రీధర్ రెడ్డి, డా ప్రదీప్,డా సిద్దారమ గౌడ్, పిఆర్ఓ డా రవి కుమార్ పీహెచ్డీ అవార్డు సాధించిన స్వాతి ని అభినందించారు.డా స్వాతి మాట్లాడుతూ గైడ్ చంద్రకిరణ్ కు,తల్లిదండ్రులకు, గురువులకు, ఈ సుదీర్ఘ ప్రయాణం లో తన తో ఉన్న ఆమె భర్త సిద్దరా గౌడ్ కు ధన్యవాదములు తెలిపారు.

## అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలి

### - జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది ఉద్బోధించారు. మంగళవారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని,ఏసమస్య వచ్చిన ఇంకొకరిపై ఆధారపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. అది పాఠశాల నుండే ప్రారంభం కావాలని, ఏమైన సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. అందుకు తన జీవిత అనుభవాలను ఉదాహరణగా తెలియజేశారు. తాను నిరుపేద కుటుంబం నుండి వచ్చానని, మహిళల హక్కులు, మహిళా సాధికారత కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు. మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని సాధ్యమైనంత త్వరగా ఇక్కడి నుండి మార్చాల్సిన అవసరం ఉందని ఆర్.ఎల్.సి. కిరణ్మయిని ఆదేశించారు.ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఎల్.సి. కిరణ్మయి, ప్రిన్సిపాల్ సౌమ్య , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిల రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు మండలంలోని మర్రిపల్లి తురకలపల్లి పోచమ్మ తల్లి బోనాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పోచమ్మ తల్లి బోనాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా మహిళలు బోనం కుండలకు పసుపు కుంకుమలతో బొట్లు పెట్టి వేపాకులతో అలంకరించి అందులో నైవేద్యం పెట్టి డప్పు చప్పుడు వాయిద్యాలతో మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకొని పూనకాలతో గ్రామంలో ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి చెట్టు ప్రదక్షిణలు చేసి పోచమ్మ తల్లి దేవాలయం వద్దకు వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి పాడిపంటలు బాగా పండాలి. రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంగోత్ నరేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, గుండె శివ గౌడ్, కేశముని శంకర్ గౌడ్, కుకుడాల శ్రీనివాసులు, పసుల వెంకట్ రెడ్డి, కందికంటి శ్రీనయ్య గౌడ్, జెసిబి వెంకటయ్య గౌడ్, సత్తార్, లక్ష్మయ్య, చింతపల్లి ప్రసాద్ గౌడ్ గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే నా లక్ష్యం

### - గుంజ్ స్వచ్ఛంద సంస్థ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ప్రతి గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇచ్చి ఆదుకోవడమే నా లక్ష్యం అని గుంజ్ స్వచ్ఛంద సంస్థ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న కేశవాపూరు, కానాయ పల్లి గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ గ్రామాలలో నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగులతోపాటు వారికి చదువుకోవడానికి స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, అంకిళ్ల సంపత్ కుమార్, కే నరేష్ చారి, కేశవులు, పసుల కృష్ణా, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మదనాపురం (కొత్తకోట ), మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీలో 6 వ వార్డ్ లో జయమ్మ అనారోగ్యం తో మృతి చెందింది .విషయం తెలుసుకున్న కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కొత్తకోట 13 వ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ కో ఆఫీస్ సభ్యులు జెఎం. మీషేక్, జేసీబీ. రాములు, కుర్పన్న, శాంతి రాజ్, సుభాష్, సుజ్ఞానం, నాగరాజ్, రాములు యాదవ్, ఇజాజ్ అలీ, శెంకర్ యాదవ్, రత్నం, దిలీప్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం సల్కార్ పేట్ గ్రామంలో వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల సభ్యులతో వినాయక చవితి వేడుకలను జరుపుకొనుట గురించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను నిర్వహించే కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని నిర్వహణ కమిటీ సభ్యులు పర్మిషన్ తీసుకోవాలని, డీజే లు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,షేక్ అలీ,వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు, రవీందర్ రెడ్డి,ఉషన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ప్రజలందరూ ఐక్యం గా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవాల గురించి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ, గణేష్ నిర్వాహకులు మండపాల దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం రోజు డీజే లకు అనుమతులు లేవని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ గ్రామాలలో ఉన్న మండపాల పేర్లను పోలీస్ స్టేషన్లో వివరాలను నమోదు చేయించాలని ఎస్ఐ కోరారు .ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ ,నాయకులు పి. శేఖర్, జగన్ గౌడ్, రామస్వామి, వెంకట్ రాములు, గోపాల్ నాయక్, పొట్టి రవి, మట్టం రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీలో కుక్కల బెడద

## - కాలనీలో దాదాపు 80 కుక్కలు ఉన్నట్లు గుర్తించిన యువకులు

## - మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వీడని నిర్లక్ష్యం



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డులోని అంబేద్కర్ కాలంలో రోజురోజుకు కుక్కల బెడద తీవ్రంగా అవుతున్నది. చిన్నపిల్లలు వృద్ధులు వికలాంగులు గృహాల నుండి కాలనీలోకి రావాలన్న తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాలనీలో కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతున్నాడంతో కాలనీ మొత్తం కుక్కల మాయంగా మారింది. కాలనీలో కుక్కలు అధికంగా ఉన్నాయని మున్సిపల్ అధికారులకు కాలనీ యువకులు పెద్దలు అనేక సార్లు వారి దృష్టికి తీసుకువెళ్లిన ఒక చెవి నా విని మరో చెవి నా వదిలిపెట్టి కుక్కలు కాలనీలో తిరుగుతే మాకేమిటి అనే నిర్లక్ష దూరంలో అధికారులు తమ విధులను నిర్వర్తిస్తూ పోతున్నారు. గత కొన్ని నెలల క్రితం అంబేద్కర్ కాలనీలోని కుక్కలు ఒక చిన్నారిని వద్దే గుంతలో నేర్చుకుపోతుండగా కాలనీలో చూసిన పెద్దలు ఆ చిన్నారిని కాపాడి ప్రాణాలను నిలబెట్టారు. అంబేద్కర్ కాలనీలోనే కాక మిగతా వార్డులలో కూడా కుక్కల బెడద చాలా తీవ్రంగా ఉన్నాయని ఆయా కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన కుక్కలను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవైపు మున్సిపల్ అధికారులు కమిషనర్ కాలనీలో ఉన్న కుక్కలను తొందరలోనే అరికర్తామని నేటికి హామీ ఇచ్చి దాదాపు రెండు నెలలు అవుతున్న మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు ఎక్కడికి పోయాయని కాలనీ ప్రజలు కమిషనర్ను ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకు 10 వార్డులలో కుక్కల బెడద తీవ్రంగా అధికమవుతుండడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. ఒకవైపు హైకోర్టు కుక్కలను అరికట్టాలని ఆదేశాలు ఇచ్చిన అధికారులు మాత్రం హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా కుక్కలను అరికట్టడంలో ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఎంతైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా మునిసిపల్ అధికారులు ఆలంపూర్ మున్సిపాలిటీలో ఉన్న పది వార్డులలో కుక్కలను అరికట్టే బాధ్యత అధికారులు తీసుకొని త్వరగా మున్సిపాలిటీలో కుక్కలు లేకుండా చూడాలని ప్రజల యొక్క ప్రాణాలను కాపాడాలని మునిసిపల్ అధికారులను మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాలలో సిసి కామెరాల ప్రాముఖ్యత, రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత - రేవల్లి ఎస్ఐ రాము



**రేవల్లి మేజర్ న్యూస్ :** గ్రామాలలో సి సి కామెరా ల ప్రాముఖ్యత,అలాగే రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుని యొక్క బాధ్యత అని,ప్రజలందరూ భద్రత నియమాలు పాటిస్తూ వాహనం నడపాలి అని స్థానిక ఎస్సై రాము అన్నారు. బుధవారం తలుపునూరు గ్రామంలో శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలు నిర్వహణ దాని ప్రాముఖ్యత తెలియజేశారు.నేటి యువత పాటించవలసిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ కరపత్రాలని ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు, అనంతరం ఎస్ ఐ రాము మాట్లాడుతూ ప్రత్యేకంగా మీ యొక్క వాహనాలు మైనర్లకు ఇవ్వరాదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రాత్రి వేళలో డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు డ్రైవర్ ను హిప్నాటిజం చేస్తుందని, కళ్ళు తెరిచి ఉన్న మెదడు ప్రమాదాన్ని పసిగట్టలేదు. రాత్రిపూట డ్రైవింగ్ చేసే వాహనదారుడు ప్రతి రెండున్నర గంటలకు ఒకసారి వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత మీరు వానని డ్రైవింగ్ ప్రారంభించాలన్నారు. ప్రత్యేకంగా మీ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించరాదు అని తెలుపుతూ ప్రమాదం కాచుకుని ఉంటుంది, కాబట్టి డ్రైవింగ్ లో అప్రమత్తంగా ఉండండి అని, బాధ్యతగా వాహన పొల్యూషన్, ఇన్సూరెన్స్ తీసుకోవాలి, బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ మీరు చేసే ప్రయాణం, మీ గ్రామానికి చేసే ప్రయాణం, వాహనం జాగ్రత్తగా సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి. తదితర అంశాలపై గ్రామ యువతకు,ప్రజానీకానికి, పెద్దలకు,సూచనలు సలహాలను ఇవ్వటం జరిగింది. అదేవిధంగా గ్రామ పెద్దలు యువకుల విజ్ఞప్తి మేరకు రేవల్లి,తలుపునూరు మీదుగా తుడుకుర్తి వరకు రోడ్డును సరిచేసి నాగర్ కర్నూల్ వరకు సెటిల్ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని తద్వారా"విద్యా, వైద్యం, రవాణా "సౌకర్యవంతంగా గ్రామ అభివృద్ధి జరుగుతుందని దీనికి తోడ్పాటుగా తక్షణమే ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, అధికార యంత్రం స్పందించిబస్సు సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించగలరని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ సభ్యులు కావాలి కృష్ణ, రేవల్లి పోలీస్ స్టేషన్ గ్రామ శాంతి భద్రతల పరిరక్షణ అధికారి హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచి వెంకటయ్య, గ్రామ పెద్దలు కావలి గోవర్ధన్, ఎల్ల స్వామి, కురుమూర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్,యాదయ్య,నందు,నవీన్, ఉమ్మనోనీ కృష్ణ, సురేష్, జలీల్, పజిల్, షబ్బీర్, అంజి,పవన్, కావలి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ అమరవీరుల 24 వర్ధంతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో విద్యుత్ అమరవీరుల 24 వర్ధంతి ఘనంగా సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య అధ్యక్షత వహించి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి .జబ్బార్, సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని విద్యుత్తు అమరవీరులు కామ్రేడ్స్ రామకృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలలు వేసి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28న సిపిఎం వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్బాగ్ లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లను చంద్రబాబు ప్రభుత్వం చంపిందని, 27 మంది పైన కాల్పులు జరపగా నెలలు తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారని ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించడం, హైదరాబాద్ బషీర్బాగ్ లో గుర్రాలతో తెప్పించడం, భాష వ వాయు గోళాలు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లను వేయడం అనంతరం బుల్లెట్లతో కాల్చి చంపడం జరిగిందని విమర్శించారు .నాటి నుండి దాదాపు 15 సంవత్సరాల పాటు కరెంటు చార్జీలు పెరగలేదని, విద్యుత్ ప్రవేటికన ఆగిందని అన్నారు. నేడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాయకత్వంలో విద్యుత్తు సవరణ చట్టం 2020 తీసుకొచ్చి మొత్తం రైతుల పైన ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వనగంటి నాగేశ్వర్, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పరమేశ్వర చారి, రమేష్, పట్టణ నాయకులు గంధం గట్టయ్య, బీసన్న,ఎం. మన్యం, నందిమల్ల రాములు, రత్నయ్య, బాల పీ రు, శ్రీనివాసులు ,డి. బాలరాజు, జి. మన్యం, దేవరాజు, ఎల్లయ్య , ఈ.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేవుపల్లి రొడ్డును బాగుచేయండి



**మక్తల్ మేజర్ న్యూస్ :** కాట్రేవుపల్లి రొడ్డును బాగుచేయండని గ్రామస్తులు మక్తల్ తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. మక్తల్ నుండి కాట్రేవుపల్లి కి వెళ్లవలసిన రహదారికి ఇరువైపుల విచ్చలవిడిగా అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడుస్తున్నాయి. అలాగే ఒంద్రు మట్టి తరలింపు, అధిక లోడు గల ఇటుకలను తరలిస్తున్న కారణంగా కాట్రేవుపల్లికి వెళ్లవలసిన రహదారి అత్యంత దారుణంగా గుంతల మయంగా మారిపోయింది. అనేక సందర్భాలలో రైతులు తమ పోలాలకు వెళుతుంటే కిందపడి గాయాల పాలైన వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇటుక బట్టిలకు కనీసం అనుమతులు కూడ లేవు అని. విచ్చలవిడిగా అడ్డు అదుపులేకుండా వెలుస్తున్న ఇటుక బట్టీలను అడిగేనాదుడే లేడు. ఇటుక బట్టిలనుండి వెదజల్లుతున్న పొగ,బూడిద,వేడి కాలుష్యం కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటపొలలు చేతికి రావడంలేదు. చిన్న పాటి వర్షం వచ్చిన కూడ ఆ రోడ్డుపై మా పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఉన్నది. ఇదేమిటి అని ఇటుక బట్టి యజమానులను రైతులుగా మేము అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. మా రైతుల జీవితాలతో ఆడుకుంటు రోడ్డును గుంతల మయంగా మార్చిన ఇటుక బట్టి యజమానులపై, అక్రమంగా వేసిన బట్టిలపై విచారణ చేపట్టి, నాల అనుమతి లేకుండా బట్టిలను ఏర్పాటు చేసిన భూములకు రైతుబందు నిపివేసి, గత 5 సంవత్సరాలుగా అక్రమంగా పొందిన రైతు బందును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ మక్తల్ తహసీల్దార్‌కి కాట్రేవుపల్లి, యార్నగన్‌పల్లి, రుద్రసముద్రం, మక్తల్, గొల్లపల్లి శివారు రైతులు కోరుతున్నారు. సమస్యలు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 04 నుండి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తిరుపతి చిన్న నర్సింహులు, యం నర్సింహులు, రాములు, మద్దిలేటి, రామ్ మాధవ్, చంద్రశేఖర్, తిరుపతి వెంకటేష్, కథలప్ప, రాజు, తిరుపతి వెంకట ప్ప, అంజప్ప, బండారి, కట్రేవుపల్లి, ఎర్నాగన్‌పల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు అమరచింతకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రమేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల మహిళలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను తీసుకోగలరని తహసిల్దార్ కోరారు.

## గద్వాల ఎమ్మెల్యే దంపతులను మర్యాద పూర్వకంగా కలిసిన ధరూర్ మాజీ జడ్పీటీసీ పద్మమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసిన ధరూర్ మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు శాలువాతో సన్మానించడం జరిగింది.

## పోచమ్మకు మొక్కులు చెల్లించిన దంతనూరు గ్రామ ప్రజలు




**మదనాపురం, మేజర్‌న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని దంతనూరు గ్రామంలో పోచమ్మ పండుగ సందర్భంగా తొట్టె కార్యక్రమం గ్రామస్తులందరూ డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా సంబరాలు చేసుకుంటూ పోచమ్మ గుడి దగ్గర తోట్టే కార్యక్రమం చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు .ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి, చీర్ల శ్రీనివాసులు, మాధవరెడ్డి జమ్ములు, చుక్క కృష్ణ, వెంకటన్న, నాగరాజు గౌడ్ , నాగన్న, రవి, మైభు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పొందిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలి

**- మహిళా శక్తి పథకం కింద యూనిట్లు అన్నింటిని గ్రౌండ్ చేయాలి**

**- బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే అన్ని పథకాల అమలుకు బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు పంట రుణమాఫీ లో భాగంగా రుణమాఫీ పొందిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. బుధవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏదైనా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతుల సమస్యను పరిష్కరించడం అలాగే ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లు పొరపాట్లున్నట్లైతే సరియైన ధ్రువపత్రాలను తీసుకొని వాటిని సవరించి వారందరికీ రుణమాఫీ వచ్చేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. రుణమాఫీకి సంబంధించి రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించే నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇదివరకే. 08542-241165 ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో భాగంగా బ్యాంకులు తగిన పాత్ర పోషించాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లయితే వారు తిరిగి వారి డబ్బులను ఎలా పొందాలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకుగాను అన్ని నోటీసు బోర్డులలో అవసరమైన సమాచారాన్ని ఉంచాలని చెప్పారు. అంతేగాక ఎవరైనా ప్రజలు సైబర్ క్రైమ్ మోసానికి గురైనట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని అన్నారు. మహిళా శక్తి పథకం కింద లబ్ధిదారులకు వీలైనంత త్వరగా రుణాలు అందించాలని అన్నారు. అలాగే ఆర్ శెట్టి కింద శిక్షణ పొందిన యువతకు సైతం రుణాలు ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకాల కింద నమోదయ్యే వారి శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ బాంకర్లతో కోరారు. ఎస్సీ , ఎస్టీ కార్పొరేషన్, పిఎంఈజీపి కింద పెండింగ్లో ఉన్న రుణాలన్నింటిని సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని ఆమె తెలిపారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే అన్ని పథకాల కింద లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లతో కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎల్ డి ఎం భాస్కర్ ,డి ఆర్ డి ఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి విష్ణువర్ధన్ ,ఐఓబి రీజినల్ మేనేజర్ చంద్రబోస్ ,ఆర్సెట్టి డైరెక్టర్ శ్రీనివాస్, ఏజీఎం బాలసుబ్రమణ్యం, ఏపీజీవీబీ గోపాల్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మురళీకృష్ణ, ఆర్బిఐ ఏ జి ఎం దేవజిత్ బారు, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**లింగాల, మేజర్ న్యూస్:** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భూమిమీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడు జన్మదిన వేడుకలలో భాగంగా బుధవారం లింగాలలోని కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉట్లు కోట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలో నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. కృష్ణుడు,గోపికల వేషధారణ లో బాలబాలికలు పురవీధుల వెంబడి తిరుగుతూ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకుని గోపాలకృష్ణుని జై కృష్ణ నినాదాలు చేస్తూ ముద్దు లొలికె శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు











పూజారి భాస్కర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితంలో బోధనల లో శ్రేయస్సు, ధర్మం అనే సందేశం ఉందని తన సందేశంలో పేర్కొన్నారు. ధర్మమార్గం ద్వారా పరమ సత్యాన్ని పొందేలా ప్రజలకు జ్ఞానోదయం కలిగించాడని ఆయన తెలిపారు. మన ఆలోచనలు, మాటలు, చర్యలలో ధర్మం యొక్క మార్గాన్ని అనుసరించడానికి శ్రీకృష్ణ జన్మాష్టమి అందరిని ప్రేరేపించాలని, క్రియలలో పుణ్య మార్గాన్ని అనుసరించేలా ప్రేరేపించాలని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. అనంతరం భక్తులు తిలకిస్తుండగా సాంప్రదాయ ప్రకారంగా యాదవుల ఆధ్వర్యంలోతమకుల దైవమైన శ్రీకృష్ణ భగవానుడి వేషధారణ లో ఉన్న యువకులు, చిన్నారు లు ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి రామాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్, శివ, తరుణ్, గుత్తి వెంకటయ్య ,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ గెల్వాలాంబ మాత జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యాదవులచే ఉట్లు కొట్టేకార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉట్ల కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు విచ్చేసి ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలబాలికలు గోపిక కృష్ణుల వేషధారణ చూడ ముచ్చటగా అందరినీ ఆకట్టుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఉట్ల కార్యక్రమంతో అమ్మవారి జాతర ఉత్సవాలు ముగియడంతో మహా మంగళారతితో పాటు భక్తులకు తీర్థ ప్రసాదములు ఆలయ నిర్వాహకులు అందజేశారు. అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటస్వామి మాజీ చైర్మన్ జువ్వ కృష్ణయ్య నరేందర్ గౌడ్ బాలస్వామి జనార్ధన్ శేఖర్ ఎలా గౌడ్ సురేష్ చక్రవర్తి మధు కర్ణాటక గెలవయ్య వెంకటేష్ తిరుపతయ్య రమేష్ యాదగిరి గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

**సిరుసనగండ్ల దేవాలయంలో ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు**

**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలో రెండవ అపరబద్రాద్రిగా పేరుగాంచిన సిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ముగిసాయి. ఆలయ చైర్మన్ డేరం రామశర్మ, ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు డేరం మురళీదరశర్మ. డేరం లక్ష్మణశర్మలు ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శివాలయం. పోచమ్మగుడి, అన్ని అనుబంధ ఆలయాలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకొన్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నిరంజన్, వేణు శర్మ ,సీతరామ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు వృధా



**అలంపూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు కింద వచ్చే నేటి ట్యాంకు దగ్గర మిషన్ భగీరథ నీరు వృధాగా రోడ్డుపై పోరాటంతో అటువైపు వెళ్లే ప్రజలు ఇంత పెద్ద ఎత్తున మిషన్ భగీరథ నీరు వృధాగా పోవడం అధికారుల నిర్లక్ష్యమే అని ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ అధికారులపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని 10 వార్డులలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు సక్రమంగా చాలీచాలని నీరు రావడం జరుగుతుందని వచ్చిన కొద్ది నీరు కూడా నీటి ట్యాంకుల దగ్గర పెద్ద ఎత్తున మిషన్ భగీరథ నీరు వృధాగా రోడ్డుపై పారుతుండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రిడ్ అధికారులు మున్సిపాలిటీలోని ఉన్న 10 వాటర్ ట్యాంకులకు మిషన్ భగీరథ నీరు ఎక్కించాల్సిన బాధ్యత వారిపై ఉన్న గ్రిడ్ అధికారుల నిర్లక్ష్యంతో నీరు సమయానికి ట్యాంకులకు పెట్టడం లేదని ప్రతిరోజు ఎక్కడో ఒక చోట మిషన్ భగీరథ లీకులు అవుతున్నాయని లీక్ అవుతున్న నీరు వృధాగా పోతున్న వాటిని అరికట్టి ప్రజలకు సక్రమంగా నీరు అందించే విధంగా కృషి చేయాల్సిన అధికారులే నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుండడం ఎంతవరకు సభావని ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీటి ట్యాంకు ఎక్కించే మిషన్ భగీరథ నీటిని గ్రిడ్ సిబ్బంది సమయం పాటించి నీటిని వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఎంతైనా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## శాశ్వత ఆధార్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ తాసిల్దార్



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** మండలకేంద్రంలో ఈరోజు శాశ్వత ఆధార్ కేంద్రాన్ని పునాత్రాన్ని ఇచ్చిన ఎమ్మార్వో మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ ప్రారంభించారు ఎమ్మార్వో మాట్లాడుతూ ఆధార్ సేవలను అమ్రాబాద్ లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పేరులు అడ్రస్లు మార్పు చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున ఈ సదవకాశాన్ని ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ ఎన్ ఎస్ యు ఐ అచ్చంపేట ప్రెసిడెంట్ లడ్డుయాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులునరహరి కైరత్ నిర్వాహకులు ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో,క్రీడా పోటీలు మరియు ఎంపికలు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణ నందు 68వ ఎస్జిఎఫ్ఐ ధరూర్ మండల స్థాయి కబడ్డీ ,ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు మరియు ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ సురేష్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు ఈ పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ గురుకుల ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని తెలియజేశారు ఈ పోటీలు అండర్ 14 బాల బాలికలు మరియు అండర్ 17 బాలబాలికలకు నిర్వహించడం జరుగుతుంది పూర్తి వివరాలకు మండల కన్వీనర్ వి శ్రీనివాసులు సంప్రదించాలని నేడు ఉదయం 9:30 లోపు ధరూర్ జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్స్‌లో రిపోర్ట్ చేయాలన్నారు ధరూర్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా విద్యార్థులు పాల్గొనే విధంగా చూడాలని అలాగే మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని తెలిపారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- నిబంధనలు లేకుండ ప్రతి రైతుకు మాఫీ చేయాలని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడి
- వర్షాకాలం పూర్తి కావస్తున్న రైతు భరోసా ఏమైంది





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో బుధ వారం వ్యవసాయ అధికారి కార్యాలయన్ని ముట్టడించారు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు తయప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ పట్టా దారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతుకు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తానని అంతేకాకుండా ప్రతి ఎకరానికి ఏడాదికి రైతు భరోసా కింద 15 వెలు రైతులకు చెల్లిస్తామని గొప్పగా చెప్పింది నేటికీ వర్షాకాలం పూర్తి కావస్తున్న రైతు భరోసా ఏమైంది ?అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి రైతులను మోసం చేసి, రేషన్ కార్డ్ ప్రతిపాదికన కుటుంబం మొత్తం కలిపి 2 లక్షల వరకు రుణం మాఫీ చేస్తామని చెప్తున్నారు ఇందులో సగం మంది కూడారైతులు లబ్ధి పొందలేదు వివిధ కారణాలవల్ల రుణమాఫీ కాలేదు . దీనికి ప్రభుత్వమే బాధ్యత కుట్రపూరితంగానే రైతులకు రుణమాఫీకి దూరం చేయడం పద్ధతి కాదన్నారు . ఏలాంటి షరతులు రైతు తీసుకున్న ప్రతి పైసా పట్టాపాసుబుక్కు ప్రతిపాదికన రుణాలు మాఫీచేయాలన్నారు లేని ఎడల అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆందోళన పెద్ద మొత్తంలో చేపడతామన్నారు అనంతరం వ్యవసాయ అధికారికి హరిత కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు పి.మధు పీడీ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ , జిల్లా నాయకులు బాల్ రాజ , నారాయణమ్మ, ఉల్లిగుండం గుంతల,కవిత, పెద్దమొత్తంలో రైతులు పాల్గొనడం జరిగింది.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్ :** క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ గ్రౌండ్ లో ద్రోణాచార్య స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఆర్థిక పరిస్థితి బాగోలేని వారికి క్రీడల్లో రాణించేందుకు ఆర్థిక సాయం అందించి, ప్రోత్సహించడానికి మేమెప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, జిహెచ్ఎం అనిల్ గౌడ్, రాకేష్ శర్మ, ఫిజికల్ డైరెక్టర్, రాఘవేంద్ర, జగదీష్, పరంజ్యోతి, రాజేశ్వరి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ జూనియర్ అసిస్టెంట్లకు మెమో జారీ చేసిన అధికారులు - సూర్య కథనానికి ఎఫెక్ట్

**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డబ్బు డబ్బు అనే కథనం సూర్య దినపత్రికలో బుధవారం రోజు రావడంతో ఉమ్మడి జిల్లా రిజిస్టర్ అధికారి, అలంపూర్ సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న రాఘవేంద్ర చారి ,ఇబ్రహీంలకు మే మో, జారీ చేశారు. కార్యాలయంకు సమయపాలన పాటించడం లేదని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా అధికారులు వారిపై చర్యలు తీసుకుంటామని మరోసారి విధుల పట్ల అజాగ్రత్తగా ఉండకుండా సమయపాలన పాటించే విధంగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఓటర్ ఐడి కార్డు తప్పొప్పులను సరిచేసుకోండి

- తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచన
- బాలానగర్ మండలంలో ఓటర్ అప్డేట్ ఇంటింటి సర్వే కొనసాగుతుందని వెల్లడి



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** మండలంలో ఎవరికైనా ఓటర్ కార్డులో తప్పులు జరిగితే సరి చేసుకునేందుకు వీలు కల్పించబడిందని బాలానగర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఓటర్ లిస్టు సర్వేలో భాగంగా కార్డు తప్పప్పుల సవరణ చేసుకునేందుకు అంగన్వాడీలు ఇంటింటి సర్వే చేపట్టారని వెల్లడించారు. ఈ సర్వేలో ఓటర్ కార్డు ఫోటో అప్డేట్ చేసుకోవడం, జెండర్ అప్డేట్, పేర్లు తప్పుగా నమోదు చేయబడి ఉంటే అవి కూడా ఈ ఇంటింటి సర్వేలో కరెక్షన్ చేసుకోవచ్చని వివరించారు. అలాగే ఓటర్ లిస్టును పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఏ ఒక్క ఫ్యామిలీ మెంబర్ ఇతర సెక్షన్ (వార్డులో) ఉండకుండా అందరివి ఒకే సెక్షన్ లో (వార్డులో) ఉండే విధంగా ఆదేశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757